కొనుగోళ్లకు ముహూర్తమెప్పుడో?

- సబ్ మార్కెట్‌యార్డులో కానరాని ఏర్పాట్లు
- చేతికి వస్తున్న సోయా, పత్తి
- దృష్టి సారించని మార్కెట్ కమిటీ బృందం

వానాకాలం సాగు వివరాలు..

పంట	ఎకరాలు
సోయా	10,500
పత్తి	29,940



బేల సబ్ మార్కెట్‌యార్డు

బేల: మండల కేంద్రంలోని (జైనథ్ మార్కెట్ కమిటీ పరిధిలోని) సబ్ మార్కెట్ యార్డులో సోయా, పత్తి కొనుగోళ్లు ప్రశ్నార్థకంగా మారాయి. సబ్ మార్కెట్‌యార్డులో ప్రస్తుతం కొనుగోళ్ల ఏర్పాట్లు కనిపించడం లేదు. ప్రతీ ఏటా జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు ప్రారంభమైన ఒకట్రెండు రోజులకు స్థానిక సబ్‌యార్డులో పత్తి కొనుగోళ్లు ప్రారంభమవుతాయి. వానాకాలం సోయా, పత్తి పంటల కొనుగోళ్ల ఏర్పాట్లపై మార్కెట్ కమిటీ బృందం ఇంకా దృష్టి సారించలేదు.

కానరాని ఏర్పాట్లు..

ప్రతిఏటా వానాకాలం సోయా, పత్తి పంటల కొనుగోళ్లు ప్రారంభమయ్యే క్రమంలో పది రోజుల ముందు మార్కెట్ కమిటీ పాలకవర్గం, అధికారులు ఏర్పాట్లను పరిశీలిస్తారు. కానీ ఈసారి ఇప్పటికైతే ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. కొనుగోళ్లు ప్రారంభమయ్యే ముందు సోయా కొనుగోళ్లకు తూకం మిషన్లు, పత్తి కొనుగోళ్లకు వేబ్రిడ్జి కాంటాలు జిల్లా తునికల కొలతల అధికారులు పరిశీస్తారు. సరిగా ఉన్నాయో? లేదో? పరిశీలించి, మరమ్మతులు ఉంటే సరి చేయిస్తారు. తేమ కొలిచే యంత్రాల పనితీరును పరిశీలిస్తారు. కానీ ఈసారి ఇలాంటి ఏర్పాట్లు మాత్రం చేయడం లేదు. లైట్ల బిగింపు, విద్యుదీకరణ ఏర్పాట్లు, మరమ్మతులు, తాగునీరు, మరుగుదొడ్లు, నల్లాలు, విశ్రాంతి గదుల ఏర్పాట్లను సంసిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో పాటు యార్డులో సీసీ ప్లాట్ ఫాంలు, పరిశుభ్రత చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

చేతికి వస్తున్న పంటలు..

గత 15రోజుల నుంచి సోయా కోతలు ప్రారంభమై, పంట చేతికి వస్తోంది. సోయా దిగుబడులను ఇంటి వద్ద ఆరబెడుతూ, అమ్మడానికి రైతులు సిద్ధం చేస్తున్నారు. దీంతో పాటు నాలుగైదు రోజుల పాలాల్లో పత్తి ఏరడం సైతం ప్రారంభమైంది. పత్తిని ఇంట్లో నిల్వ చేసుకుంటున్నారు. త్వరలోనే సోయా, పత్తి కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయని రైతులు ఎదురు చూస్తున్నారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

- జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు



మాట్లాడుతున్న కోవ లక్ష్మి

నార్నూర్: ప్రతిపక్ష నాయకుల మాటలను ప్రజలు నమ్మవద్దని జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. ఆదివారం మండలంలోని దుప్పాపూర్‌లో కార్యకర్తలు, సర్పంచ్‌లు, పోలింగ్ బూత్ కమిటీలతో సమావేశం నిర్వహించారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి, మాజీ ఎంపీ గోడం నగేశ్‌తో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలన్నారు. అధిక మెజార్టీ వచ్చేలా ఎన్నికల ప్రచారం చేయాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు. సమావేశంలో కుమురం భీం జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావు, ఎంపీపీలు కనక మోతుబాయి, ఆడ చంద్రకళ రాజు, వైస్ ఎంపీపీ యోగేశ్, ఉర్వేత రూప్‌దేవ్, బానోత్ గజానంద్‌నాయక్, మెస్రం హన్మంతరావు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ఉంటా

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: నిరుపేదలకు అన్నివిధాలా అండగా ఉంటానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఆదివారం ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్నివర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, అష్రఫ్, ఇజ్జగిరి నారాయణ పాల్గొన్నారు.

క్లుప్తంగా

వివాద స్థలంలో శివలింగం ఏర్పాటు

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని కైలాస్‌నగర్‌లో వివాదాస్పద స్థలంలో శివలింగం ప్రతిష్ఠించడం చర్చనీయాంశంగా మారింది. కాలనీలోని ఏసీబీ కార్యాలయానికి అనుకుని ఉన్న విలువైన ఓ వర్గానికి చెందిన వ్యక్తులు కబ్జాకు యత్నించారు. దీన్ని అడ్డుకున్న కాలనీవాసులు నకిలీ పత్రాలతో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్నారంటూ.. మున్సిపల్ అధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ స్థలం కబ్జా కాకుండా కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఆదివారం గద్దెను నిర్మించి శివలింగాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అక్కడికి చేరుకున్న పోలీసులు ఇరు వర్గాలను సముదాయించి, అక్కడ నుంచి పంపించారు.

'ఇంటి స్థలాలపై నిలదీయండి'



మాట్లాడుతున్న జగన్‌సింగ్

ఎదులాపురం: ఎన్నికల నేపథ్యంలో ఓట్లు అడగటానికి వస్తున్న పాలక పార్టీలను ఇంటి స్థలాల కోసం నిలదీయాలని సీపీఐ ఎంఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్‌సింగ్ పిలుపునిచ్చారు. పట్టణ శివారు నిషాన్ ఘాట్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అనేక వాగ్దానాలు, ఉచితాల పేరుతో మరో సారి మోసగించేందుకు వస్తున్నారని ఘండిపడ్డారు. గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, అలాగే నిషాన్ ఘాట్‌లో నీటి సదుపాయం, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలన్నారు. కార్పొరేట్ సంస్థల దోపిడీని అరికట్టి విద్య, వైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. తెల్లరేషన్ కార్డు కలిగిన పేదలకు నాణ్యమైన బియ్యంతో పాటు 12 రకాల సరుకులు అందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వామన్, సురేశ్, శంకర్, రేణుక, వనిత, లక్ష్మి, ముత్తుబాయ్, భీంరావు, సౌరబ్ పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలు

బోథ్: మండల వ్యాప్తంగా ఆదివారం సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పద్మశాలి కాలనీలో, సొనాలలో మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడిపాడారు. చిన్నారులు బతుకమ్మ పాటలకు నృత్యం చేశారు.

ప్రజాప్రతినిధుల ప్రత్యేక పూజలు

బేల: మండలంలోని భవానీగూడ(ఇ) గ్రామంలోని భవానీమాత ఆలయంలో శరన్నవరాత్రుల్లో భాగంగా ఆదివారం ఎంపీపీ ఠాక్రే వనిత గంభీర్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జైనథ్ వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు సతీష్ పవార్, గోడం సునీల్ పాల్గొన్నారు.

తలమడుగు: మండలంలోని రుయ్యాడి గ్రామంలో పాత హనుమాన్ మందిర్ కాలనీలోని శారదా దేవికి జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వెంకన్న యాదవ్, నీట్టెడి అశోక్, గంగారెడ్డి, లోక ప్రవీణ్ రెడ్డి, పుండ్రు లింగారెడ్డి పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని కరత్వాడ, పిప్పల్‌ధరి గ్రామాల్లో ఎంపీపీ తుల శ్రీనివాస్ దుర్గామాతకు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. శ్రీధర్ రెడ్డి, కదం ప్రశాంత్, జుగాదిరావ్, విజయ్ పాల్గొన్నారు.

పోటాపోటీగా ఎన్నికల ప్రచారం

ఉట్నూర్‌రూరల్: ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తమ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడుతున్నారు. ఆదివారం మండలంలోని చాందూరి పంచాయతీ పరిధిలోని నీలగోంది గ్రామంలో బీజేపీ నాయకులు, మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ గ్రామస్తులతో సమావేశమయ్యారు. బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొండేరి రమేశ్, వెంకటేశ్, లింగాగౌడ్, రాజేశ్వర్, లింగన్న, రవి, రవిచందర్, జగన్, భూపతి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రచారం..

మండంలోని చాందూరి, రాజులగూడ గ్రామాల్లో ఎంపీపీ జైవంత్‌రావు, కోఆప్షన్ సభ్యుడు రషీద్, సర్పంచ్‌లు ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్‌పార్టీ అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మోహన్‌రావు, కకావ్, భీంరావు, దత్త, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ప్రచారం

తాంసి: గ్రామాల్లో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పెద్దలతో పాటు చిన్నారులు సందడి చేస్తున్నారు. ఆదివారం బండలనాగాపూర్ గ్రామానికి మైకులతో కూడిన ప్రచార రథం రావడం పిల్లలు ఎక్కి సందడి చేశారు. కేరింతలు, ఈలలు వేస్తూ.. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దేవీ నవరాత్రులు



దుర్గాదేవి అవతారంలో అమ్మవారు



హోమంలో పాల్గొన్న జంటలు

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలో ఆదివారం భక్తులు దుర్గాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదిలాబాద్ పట్టణంలోని సాయినగర్ కాలనీలో గల రేణుక మాతా ఆలయంలో అమ్మవారు దుర్గా అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ప్రత్యేక పూజలు, అర్చనలు, నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని దుర్గనగర్ కాలనీ దుర్గ ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.

తాంసి: తాంసి, భీంపూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. భీంపూర్ మండలంలోని గుబిడి, కరంజి(టి), నిపాని, అంతర్గాం, ధనోర, వడూర్, తాంసి(కె) గ్రామాలలో దుర్గా, శారదాదేవి మండపాల వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. కరంజి(టి)లో ఐదు జంటలతో హోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న భక్తులు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం మండల కేంద్రంలోని రాధాకృష్ణ ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద రాందాస్ మహరాజ్ ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. ముత్నూర్ దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు చేసిన దాండియా, సంప్రదాయ నృత్యం ఆకట్టుకుంది.

దసరా పూజలు



నైవేద్యం సమర్పిస్తున్న మహిళలు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని ఇంద్రాదేవి ఆలయంలో దసరాల పూజలు నిర్వహించారు. ఇంద్రవెల్లి మండల కేంద్రంతో పాటు ఉట్నూర్, గుడిహత్నూర్, సిరికొండ, నార్నూర్ మండలాల్లోని గిరిజనులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఇంద్రాదేవి ఆలయంలో దసరాల పూజలు చేసిన తరువాతే తమ గ్రామాల్లో దసరా పూజలు చేస్తామని ఆదివాసీ పెద్దలు తెలిపారు.

ఘనంగా బోనాలు



బోనాలతో మహిళలు

బోథ్: మండలంలోని కౌఠ(బి) గ్రామంలో దుర్గా కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ఆదివారం బోనాలు సమర్పించారు. డప్పు చప్పుళ్లతో వీధుల గుండా ఊరేగింపుగా నిర్వహించారు. అనంతరం గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

బోథ్: మండలంలోని సొనాల గ్రామంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మహిళలు మంగళహారతులతో దేవతా మూర్తులతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులు కోలాటాలు, దాండియా ఆడారు.

చల్లగా చూడు పోచమ్మ..



పూజలు చేస్తున్న ఆదివాసీలు

బోథ్: మండలంలోని పార్డి గ్రామంలో ఆదివాసీలు పోచమ్మకు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అడెల్లిలో గంగనీళ్ల జాతర సందర్భంగా పోచమ్మ ఆలయంలో మొక్కులు తీర్చుకుని పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే పోచమ్మకు బోనాలు సమర్పించి, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

దుర్గామాత నిమజ్జనం



శోభాయాత్రలో పాల్గొన్న ప్రజలు

బోథ్: మండల కేంద్రంలో దుర్గామాత నిమజ్జనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆయా వీధుల గుండా దుర్గామాత శోభాయాత్ర నిర్వహించారు. డప్పుచప్పుల్లతో, భక్తి పాటలో, మహిళలు, యువకులు నృత్యం చేశారు. స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో మైసాసుర దహన కార్యక్రమం చేపట్టారు.

నేరడిగొండ: మండల కేంద్రంతో పాటు వడూర్, కుమారి, వాంకిడి గ్రామాల్లో ఆదివారం దుర్గాదేవి శోభాయాత్ర నిర్వహించారు. ఉదయం మండపాల వద్ద అన్నదానం చేశారు. వేదమంత్రోచ్ఛరణాల మధ్య దుర్గాదేవిని అలంకరించిన వాహనంపై ఉంచి వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. చివరి రోజు అమ్మవారి సన్నిధిలో దీక్షలు విరమించారు. అనంతరం దేవీ ప్రతిమలను నిమజ్జనం చేశారు.

కాంగ్రెస్ అసెంబ్లీ కో ఆర్డినేటర్ల నియామకం

బోథ్: కాంగ్రెస్ బోథ్ అసెంబ్లీ కో ఆర్డినేటర్‌గా సత్తు మల్లేష్‌ను నియమించారు. ఖానాపూర్ అసెంబ్లీ కో ఆర్డినేటర్‌గా బోథ్ మండల కేంద్రానికి చెందిన మల్లేపూల సత్యనారాయణను నియమించారు. ఎన్నికలయ్యే వరకు ఆయా అసెంబ్లీ ఎన్నికల్లో కోఆర్డినేటర్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

దుస్తులు పంపిణీ

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని చాంద (టి) గ్రామంలోని నిరుపేదలకు ఉగ్గే సంతోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. సర్పంచ్ దారట్ల భాస్కర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవ కార్యక్రమాలను చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తుడం సంతోష్, ప్రమోద్, ఆనంద రావు, శ్రీనివాస్, ప్రభాకర్, అబ్బాస్ పాల్గొన్నారు.

అభివృద్ధికి పాటుపడే వారికే మద్దతు

ఆదిలాబాద్‌టౌన్: మైనార్టీల అభివృద్ధికి పాటుపడే వారికే తమ మద్దతు ఉంటుందని ముస్లిం హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఫయ్యాజ్ అహ్మద్ షమా అన్నారు. ఆదివారం రిక్షా కాలనీలోని ఓఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి కార్యాచరణపై చర్చించారు. రాజకీయ పార్టీలు మైనార్టీలను కేవలం ఓటు బ్యాంక్‌గానే చూస్తున్నాయన్నారు. కార్యక్రమంలో యాసిన్, రహీమ్, రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

'అన్ని వర్గాలను మోసం చేసిన బీఆర్‌ఎస్'

ఆదిలాబాద్: బీఆర్‌ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో అన్నివర్గాలను మోసం చేసిందని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాలడిందని, దీనికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని మండిపడ్డారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న, ఆయన కుటుంబ మాత్రమే బాగుపడిందని, ప్రజా సమస్యలను ఏనాడూ పట్టించుకోలేదన్నారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రఘుపతి, బోయర్ విజయ్, అస్తక్ సుభాష్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత



సెల్‌ఫోన్ అందజేస్తున్న ఎస్సై

ఆదిలాబాద్‌రూరల్: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సంబంధిత వ్యక్తికి ఆదిలాబాద్ రూరల్ ఎస్సై ముజాహిద్ అందజేశారు. అనుకుంట గ్రామానికి చెందిన కినక నాగోరావ్ ఇటీవల సెల్‌ఫోన్ పోగొట్టుకున్నారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను గుర్తించారు. ఆదివారం నాగోరావ్‌కు అందజేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది శరథ్, శేఖర్ ఉన్నారు.

'అభివృద్ధిని చూసి ఓటేయండి'



బైక్‌ర్యాలీలో పాల్గొన్న అనిల్ జాదవ్

తాంసి: బీఆర్‌ఎస్ జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని బోథ్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని గోట్కూరి, సావర్గాం, బండల్ నాగపూర్, వడ్డాడి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ.. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరికీ అందేలా చూస్తామన్నారు. నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేస్తూ.. అధికారంమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. అంతకుముందు ఆయా గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తాంసి, భీంపూర్ జెడ్పీటీసీ రాజు, సుధాకర్, ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, సర్పంచ్‌లు రోహిత్, భరత్, శ్రీనివాస్, అరుణ్, రజనీకాంత్ పాల్గొన్నారు.

బోథ్: బీఆర్‌ఎస్‌తోనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి సాధ్యమని జెడ్పీటీసీ సంధ్యారాణి అన్నారు. ఆదివారం బోథ్ పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రుక్మణ్ సింగ్, ఆత్మ చైర్మన్ మల్లేపూల సుభాష్, గ్రంథాలయ డైరెక్టర్ రమణ గౌడ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న రవీందర్‌రావు

ఉట్నూర్‌రూరల్: బీఆర్‌ఎస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీఎస్‌పీఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు పైడిపెల్లి రవీందర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని హర్కాపూర్ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ఖానాపూర్ నియోజకవర్గ అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జైవంత్‌రావు, మండల అధ్యక్షుడు కందుకూరి రమేశ్, ఎస్సీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఇంద్రవెల్లి: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, బీఆర్‌ఎస్ మండల కోఆర్డినేటర్ షేక్ సుఫీయన్‌లు అన్నా రు. ఆదివారం మండలంలోని లక్ష్మీపూర్, మోడిగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కారు గుర్తుకే ఓటు వేసి భుక్యా జాన్సన్‌నాయక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పద్వాల్ గోపాల్‌సింగ్, ఎంపీటీసీ కోవ రాజేశ్వర్, రాథోడ్ పర్సురాం నాయక్, బాల్‌సింగ్, రాథోడ్ వసంత్‌రావ్, ఆరెల్లి రాందాస్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పాలనలో సంక్షోభమే'

కైలాస్‌నగర్: కాంగ్రెస్ పాలనలో సంక్షోభమే తప్పా.. అభివృద్ధి శూన్యమని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని వరలక్ష్మి నగర్‌లో పర్యటించారు. కాలనీకి చెందిన యువకులు పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ పథకాలను వివరించారు. ప్రజల నుంచి విశేషమైన ఆ దరణ లభిస్తోందన్నారు. ఎమ్మెల్యే జోగు రామన్న ను గెలిపించాలన్నారు. అనంతరం దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ రామేశ్వర్, సంజయ్, మ హేందర్, గజు రాథోడ్, జహూర్, ఇబ్బు, మహమ్మద్ వసీం , ఆనంద్, సునీల్ పాల్గొన్నారు.

కుమురం భీం స్ఫూర్తితో ముందుకు సాగాలి



నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

ఇచ్చోడ: ప్రతిఒక్కరూ కుమురంభీం స్ఫూర్తితో ముందుకు సాగాలని బీఎస్పీ బోథ్ అసెంబ్లీ ఇన్‌చార్జి మెస్రం జంగుబాబు అన్నారు. ఆదివారం కుమరం భీం జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా బీఎస్పీ ఆదరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందర్, కామ్రె పోశెట్టి, కాంత్రికుమార్, మెస్రం రాజు, అరవింద్, నైతం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.